సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 24, జనవరి 2025 8 పేజీలు



## నేడు ,రేపు ఖమ్మం నగరంలో మంత్రి తుమ్మల పర్యటన

## అక్రమనిర్మాణం కూల్చివేత



సూర్య ప్రతినిధి ఖమ్మం : ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 30వ డివిజన్లో గోళ్లపాడు ఛానల్ మీద అక్రమంగా నిర్మిస్తున్నటువంటి భవనాన్ని మున్సిపల్ అధికారులు గురువారం తొలగించారు



- స్థల పరిశీలనకు ఆరుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం పర్యటన
- జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు ఆవశ్యకతను వివరించిన ఎంపీ రామసహాయం
- జిల్లా వాసుల చిరకాల వాంఛ నెరవేరబోతుంది
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- విమానాశ్రయ ఏర్పాటు ద్వారా వాణిజ్య రంగం అభివృద్ధి
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

## జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటుకు

# ముందడుగు





కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి జిల్లా వాసుల చిరకాల వాంఛ అయినటువంటి విమానాశ్రయ ఏర్పాటుకు ముందడుగు పడింది. గురువారం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయడానికి గాను అనువైన స్థల అధ్యయనానికి కేంద్రం నుండి ఏరో ప్లానింగ్ అధికారి అబ్దుల్ అజీజ్, ఆర్కిటెక్చర్ అధికారి మొహమ్మద్ సాకిబ్, ఆపరేషన్ అధికారి ప్రశాంత్ గుప్తా, సి.ఎన్.ఎస్ అధికారి ఆర్.దివాకర్, ఇంజనీరింగ్ అధికారి సి, మనీష్ జోన్వాల్, ఎఫ్పిడి అధికారి ప్రవీణ్ ఉన్నికృష్ణన్ తదితర ఆరుగురు సభ్యులతో కూడిన "ఏఏఐ" (ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా) బృందం కొత్తగూడెం గరీబ్ పేట, సుజాతనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం మండలాలలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బృంద సభ్యులకు విమానాశ్రయ ఏర్పాటుకు ఈ స్థలం గుర్తించడానికి గల కారణాలను, జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. 2వ పేజీలో...





## సూర్య డైరీ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం టౌన్, సూర్య న్యూస్ : సూర్య దినపత్రిక 2025 డైరీని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ ఆవిష్కరించారు. గురువారం ఈ కార్యక్రమం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కోట రాంబాబు, సూర్య బ్యూరో ఇన్చార్జి పసుపులేటి సత్యనారాయణ, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు,చెరుకుపల్లి శ్రీనివాస్, సాక్షి బ్యూరో ఇన్చార్జి శ్రీనివాస్, సూర్య విలేకరులు ఖమ్మం అర్బన్ రిపోర్టర్ వెనిగండ్ల శ్రీనివాస్, నేలకొండపల్లి రిపోర్టర్ వడ్లమూడి వెంకటేశ్వర్లు, ఖమ్మం రఘునాథపాలెం రిపోర్టర్ పేరబోయిన పుల్లారావు ,ఖమ్మం రూరల్ రిపోర్టర్ వీరు , కొనిజర్ల రిపోర్టర్ పగడాల మధు, నీలగిరి వార్త బ్యూరో పులి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో చదివే జాబితా

# తుది జాబితా కాదు...!







- జాబితాలో ఉంటే ఉన్నట్లు.... లేకపోతే రానట్లు కాదు
- అర్హత ఉండి పేరు రాకపోతే మళ్ళీ దరఖాస్తు చేయండి
- వాటి ఆధారంగానే ఫైనల్ లిస్ట్ విడుదల చేస్తాం
- పేదవాళ్లలో బహు పేద వాళ్ళకి మొదటి ప్రాధాన్యత
- ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షం ఓర్వలేక పోతుంది
- ఇలాగే చేస్తే బీఆర్ఎస్ కు రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవ్
- తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి

7లో

## నగరాలకు ధీటుగా కొత్తగూడెం పట్టణం అభివృద్ధి



- ఉద్యోగ, ఉపాధి ఆకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి
- ప్రజాసమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తున్నాం
- విమానాశ్రయం నిర్మాణానికి తొలి అడుగుపడింది
- కార్పొరేషన్ ఏర్పాటుతో కొత్తగూడెం దశ మారాబోతోంది
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- మున్సిపాలిటీలో రూ.6.32కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

2లో

కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)- నగరాలు, మహానగరాలకు ధీటుగా కొత్తగూడెం పట్టణాన్ని అభివృద్ధి చేసి మెరుగైన సౌకర్యాలతో కార్పొరేట్ స్థాయి ఆవాస ప్రాంతంగా తీర్చి సిద్ధేందుకు కృషి జరుగుతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 11వార్డుల్లో రూ.6.32కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. పూర్తయిన పనులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.



## ఇద్దరు పిల్లలతో సహా వివాహిత ఆత్మహత్య

మధిర, సూర్య మేజర్ న్యూస్ : ఇద్దరు పిల్లలు సహా వివాహిత ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన ఖమ్మం జిల్లా మధిర మండలంలోని నిదానపురం గ్రామంలో వెలుగుచూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా మధిర మండల పరిధిలోని నిదానపురం చెందిన షేక్ బాజీ అనే యువకుడు ఎనిమిది సంవత్సరాల క్రితం షేక్ ప్రేజా (చిలివేరు మౌనిక) (పద్మశాలి) (ఈమె తల్లిదండ్రుల ఇద్దరూ ఉద్యోగస్తులు)అనే యువతని ప్రేమించి పెద్దలను ఎదిరించి వివాహం చేసుకున్నాడు. 2లో

# జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటుకు ముందడుగు







మొదటి పేజీ తరువాయి

జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చిరకాల వాంఛ అని ఇక్కడ ఏర్పాటు చేయడం ద్వారా ఆస్పిరేషన్ జిల్లా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన సభ్యులకు వివరించారు. అనంతరం మ్యాప్ ద్వారా స్థలం వివరాలను సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వాసుల చిరకాల వాంఛ నెరవేరబోతుందని దానికి గాను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల కృషితో ఎయిర్పోర్ట్ స్థాపనకు సాధ్య అసాధ్యాల ను పరిశీలించడానికి కేంద్ర బృందం జిల్లాకు వచ్చిందన్నారు. విమానాశ్రయ స్థాపనకు మొత్తం 950 ఎకరాల భూమిని సూచించామని దీనిలో 20 నుండి 30 శాతం పట్టా భూములు, 70 శాతం అటవీ భూములు ఉన్నాయని తెలిపారు. అనంతరం ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బృంద సభ్యులతో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయడం వలన ఆంధ్రప్రదేశ్,చత్తీస్గడ్ రాష్ట్రాలకు అనుసంధానం గా ఉంటుందని వివరించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం దేశంలోనే రెండవ ప్రాముఖ్యత కలిగిన రామ మందిరం అని విమానాశ్రయ ఏర్పాటు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. అనంతరం బృంద సభ్యులకు రెవెన్యూ, ఫారెస్ట్, మైనింగ్, విద్యుత్, ఇరిగేషన్, ఇంజనీరింగ్ సర్వే అధికారులు విమానాశ్రయ ఏర్పాటుకు సూచించిన భూమి అనుకూలత పై పూర్తి వివరాలను బృంద సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా బృంద సభ్యులు విమానాశ్రయ ఏర్పాటుకు స్థలలో ఉన్నటువంటి వనరులు, రహదారులు, గుట్టలు ఏమైనా ఉన్నాయా, నిర్మాణానికి సాధ్య, అసాధ్యాలను పరిశీలించారు. వ్యూ పాయింట్ ద్వారా మొత్తం స్థలంను వీక్షించి ఫోటోలు తీసుకున్నారు. స్థల పరిశీలన అనంతరం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, కేంద్ర బృంద సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా లో విమానాశ్రయం ఏర్పాటు ఆవశ్యకతను పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా బృంద సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో 481 గ్రామపంచాయతీలు, 12 లక్షల జనాభా, ఐదు నియోజకవర్గాలు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపాదనలో ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లా భౌగోళిక స్వరూపాన్ని మ్యాప్ ద్వారా సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాముఖ్యతను వివరిస్తూ జిల్లాలో సీతారామచంద్ర స్వామి దేవస్థానం, పర్ణశాల విశిష్టతను, కిన్నెరసాని జింకల పార్క్, సింగరేణి కోల్డ్ బెల్ట్, రెండు థర్మల్ పవర్ స్టేషన్లు, హెవీ వాటర్ ప్లాంట్, ఐటీసీ పేపర్ బోర్డ్, నవభారత్, ఆయిల్ ఫామ్ ఇండస్ట్రీలు, ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి నెలకొండపల్లిలో బౌద్ధ స్తూపం, గ్రానైట్ పరిశ్రమలు, ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి మిర్చి, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ప్రపంచ నలుమూలల నుండి జిల్లాలో పర్యటనకు, వాణిజ్య అవసరాలు సభ్యులకు తెలియజేశారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషితో జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందన్నారు. స్థల పరిశీలన నివేదికలను త్వరితగతిన పూర్తి చేయాలని బృంద సభ్యులను ఆయన కోరారు. దానికి కాను అవసరమైన అన్ని నివేదికలను అందిస్తామని తెలిపారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని రంగాలలో ముందంజలో ఉందని విమానాశ్రయ ఏర్పాటు ద్వారా జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలోనే పరిశ్రమలు జిల్లాలోనే అధికంగా ఉన్నాయని, జాతీయ అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు ప్రయాణానికి, పర్యాటక రంగ అభివృద్ధికి విమానాశ్రయం ఏర్పాటు చాలా ముఖ్యమని సభ్యులకి తెలిపారు. బృంద సభ్యులు మాట్లాడుతూ అన్ని జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలను పరిశీలించి త్వరితగతిన నివేదికలు సమర్పిస్తామని తెలిపారు. అనంతరం విమానాశ్రయ ఏర్పాటుకు జిల్లాకు విచ్చేసిన కేంద్ర బృంద సభ్యులను శాలువా, మేమంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య, సిపిఓ సంజీవరావు, ఎంపీటీసీఎల్ ఎస్సీ మహేందర్,ఆర్ ఎం బి ఈఈ వెంకటేశ్వర్లు, సుజాతనగర్ తాసిల్దార్ శిరీష, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నగరాలకు ధీటుగా కొత్తగూడెం పట్టణం అభివృద్ధి







మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతం, గిరిజన పల్లెలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెంను సుందర పట్టణంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. విద్య, వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితికి తావివ్వబోమన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, నూతన పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థల ఏర్పాటుకు బాటలుపడతాయన్నారు. విమానాశ్రయం ఏర్పాటుకు తొలి అడుగుపడిందని, అందుకు సంబందించిన పనుల వేగవంతంకోసం ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ, నాణ్యతతో నిర్మాణాలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్పర్సన్ సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, కమిషనర్ శేషాంజన్ స్వామి, డిఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, మోరే రూప, నీలావతి, మమతా, ఉమారాణి, శ్రీవల్లి, సత్యభామ, భండారి, వనజ, బోయిన విజయ్ కుమార్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, పల్లపోతు సాయి, అబిద్, ఫహీమ్, పిడుగు శ్రీనివాస్, జె గట్టయ్య, నేరెళ్ల రమేష్, ధనలక్ష్మి, గడ్డం ప్రభాకర్, గుత్తుల శ్రీనివాస్, రాకేష్, ఇర్ఫాన్, కె కిశోరె, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లలతో సహా వివాహిత ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి

ప్రేజా(సిలువేరు మౌలిక) తల్లిదండ్రులు ఎంత చెప్పినా వినకుండా అతనిని వివాహం చేసుకుంది. వారి దాంపత్య జీవితం కొంతకాలం సజావుగానే సాగింది. దాని ఫలితంగా వారికి ఇద్దరు కుమార్తెలు మెహక్(4), మెనురూల్(3) జన్మించారు. షేక్ బాజీ మొదటిలో ఒక దొంగతనం కేసులో విజయవాడ పోలీసులు విచారిస్తూ ఆ కేసు విషయములో భార్య పైజాను కూడా పిలుస్తారు అప్పుడు ఆమె తన భర్త షేక్ బాజీ తో గొడవపడి ఇలాంటి సంఘటనలు మళ్లీ భవిష్యత్తులో జరగవదని గట్టిగా చెప్పింది తదుపరి షేక్ బాజీ తన భార్యతో ఖమ్మంలో నివాసముంటు ఒక షో రూమ్ లో పనిచేస్తున్నట్లు తన భార్యకు చెప్పి జీవనం కొనసాగిస్తున్నాడు. పరిస్థితులు ప్రభావం వల్ల మళ్లీ తిరిగి నిదానపురం గ్రామానికి వచ్చి నివసిస్తున్నారు. బుధవారం రాత్రి ఖమ్మం పోలీసులు ఒక దొంగతనం విషయంలో బోనకల్లు మండలం మోటమర్రి గ్రామములో షేక్ బాజీని పట్టుకొని ఖమ్మం తీసుకుపోయారు. ఆ విషయాన్ని మరుసటి రోజు షేక్ పైజా కు పోలీసులు చెప్పటంతో ఆమె మనస్థాపానికి గురై తన భర్త జీవితంలో ఇక మారడేమో అనుకొని తన ఇద్దరు పిల్లలతో సహా తను కూడా ఉరి వేసుకొని మరణించినది. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఖబరస్తాన్ గోడ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్)** – మండల కేంద్రంలోని ముస్లింల ఈద్గా వద్ద ఉన్నటువంటి ఖాభరస్థాన్ (స్మశాన వాటిక ) గోడ నిర్మాణానికి రూ 6లక్షలు మంజూరు చేసి గురువారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలల ముందే ఖబ్రస్తాన్ కు గోడ కావాలని మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ దస్తగీర్ కోరడం జరిగిందని కొంత ఆలస్యమైనప్పటికీ ఇచ్చిన మాటను తప్పకుండా తన సొంత నిధుల నుండి గోడ నిర్మాణానికి కావలసిన ఆరు లక్షల రూపాయలను మంజూరు చేశానని నా సొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ క్రమంలోనే పదవి కాలం పూర్తయి నాలుగేళ్లలో ఖబరస్థాన్ కు కావలసిన పూర్తి సదుపాయాలు కల్పిస్తానని అన్నారు. ఈ దిశలోనే శిధిలావస్థలో ఉన్న షాది ఖానాను పూర్తిగా తీసేసి నూతన షాది ఖానా నిర్మాణాన్ని చేపడతామని ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు. ముస్లిం మైనార్టీల కోసం ప్రభుత్వం పెద్ద పీట వేయనున్నదని ముస్లిం మైనార్టీలకు కావలసిన అన్ని సదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పగడాల రాంబాబు, చిన్న శెట్టి యుగంధర్, పట్టణ అధ్యక్షుడు చిన్న శెట్టి చిట్టిబాబు,



యువ నాయకులు చామర్తి గోపి శాస్త్రి, రొయ్యల కుమార్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి వలి పాషా, జనసేన మండల అధ్యక్షులు అబ్దుల్ రహమాన్, తాళ్ల శంకర్రావు, పాస్టర్ దేవయ్య, మసీద్ ఇమామ్ ఎండి ఫయాజ్, మసీద్ సెక్రటరీ షేక్ అబ్దుల్ గౌస్, గౌరవ అధ్యక్షులు షేక్ షబ్బీర్ అహ్మద్, షేక్ గోరే, మహమ్మద్ హాజీ, హనీఫ్, షేక్ నన్ని, షేక్ మహబూబ్బీ, షేక్ సైదాబీ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల్లో లొల్లి లొల్లి





**ఇందిరమ్మ ఇల్లు అర్హులకు రాలేదని అధికారులను నిలదీసిన గ్రామస్తులు..**

**గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు ఈనెల 26 నుండి ప్రారంభం కానున్న సందర్భంగా గురువారం పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి, ఎంపీడీవోకావూరి మహాలక్ష్మి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాదర్ మియా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు సంబంధించిన అర్హులైన లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించారు. రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా సంబంధించిన సంక్షేమ పథకాలకు గ్రామస్తులు ఆమోదం తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల వివరాలు వివరించగా గ్రామస్తులు ఒకేసారి లొల్లి లొల్లి చేశారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపికలలో అవకాతవకలు జరిగాయని, అర్హులకు రాలేదని, ఒకే కుటుంబంలో లబ్ధిదారులను ఎంపిక చేశారని ఆందోళన చేయడంతో స్థానిక పోలీసులు సర్ది చెప్పే ప్రయత్నం చేసిన ఆందోళన ఆగలేదు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని, సంక్షేమ లబ్ధిదారులపై ఏమైనా ఫిర్యాదులు ఉంటే తెలియపరచాలన్నారు. ముందుగా ఈ గ్రామ సభకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరై గ్రామస్తులతో మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లోటు పాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారుడికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయని, సాంకేతిక కారణాల చేత అర్హుల పేర్లు నమోదు కాలేకపోతే, అలాంటివారు మరల అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ యాప్ సర్వేలో వచ్చిన అర్హులని రానివాళ్ళను అనర్హులని నమ్మవద్దని, సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియల్లో భాగంగా విడతల వారీగా సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేస్తారని తెలిపారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందిస్తమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, బాణావత్ భీముడు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

**సెల్ ఫోన్ మాట్లాడుతూ- మద్యం సేవించి వాహనాలు నడపరాదు**

**భద్రాచలం ఎంవిఐ వెంకట పుల్లయ్య**




**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)-** ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అతి వేగంగా ఆ జాగ్రత్తగా సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు. భద్రాచలం కూనవరం రోడ్డులో ఉన్న రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో గురువారం వాహనదారులతో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, వెహికల్ ఇన్సూరెన్స్ కూడా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడప రాదని వాహనము నడిపేటప్పుడు తప్పనిసరిగా షీట్ బెల్టు ధరించాలని కుటుంబం పట్ల సమాజం పట్ల బాధ్యత కలిగి డ్రైవింగ్ చేయాలని ఆయన సూచించారు. తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు.ఎవరైనా రోడ్డు ప్రమాద బారిన పడితే వెంటనే 108కి పోలీసులకుసమాచారం అందించాలన్నారు. అవకాశం ఉంటే సమీపాన ఉన్న ఆసుపత్రికి తరలించి సహాయ పడాలన్నారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్ వలన కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. “రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చు. డ్రైవింగ్ సమయంలో ఓపిక లేకపోవడం లేదా చిన్నపాటి పొరపాటే చేస్తే ఇతరులు ప్రాణాలు కోల్పోతున్నారని, రోడ్డు ప్రమాదాలు నివారించడంలో భాగంగా కార్యా లయం కు వచ్చిన వాహన దారులకు ప్రతిరోజు అవగహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, కానిస్టేబుల్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళనల నడుమ ముగిసిన ప్రజాపాలన గ్రామసభలు





**చంద్రుగొండ, తిప్పనపల్లి గ్రామసభల్లో లబ్ధిదారులు ఆగ్రహం**

**లబ్ధిదారులకు మద్దతుగా నిలిచిన అఖిలపక్ష నాయకులు**

**అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం**

**ప్రత్యేక అధికారులు**

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీల్లో మూడు రోజులు పాటు నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలు రసాభాసగా ముగిసాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీన అమలు చేయబోతున్న నాలుగు పథకాలు అయిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు, సంబంధించిన లబ్ధిదారుల జాబితాను ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామస్తులకు తెలియజేశారు. ఇదే క్రమంలో గురువారం చంద్రుగొండ రైతు వేదికలో, తిప్పనపల్లి పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలు రసాభాసగా సాగాయి. గ్రామానికి చెందిన కొంతమంది లబ్ధిదారులు తమకు అర్హత ఉన్నా కూడా తమ పేర్లను నమోదు చేయలేదని, అర్హత లేని వారి పేర్లను నమోదు చేశారంటూ గ్రామసభలో ఆందోళనకు దిగారు. వీరికి మద్దతుగా బిఆర్ఎస్, బిజెపి, టిడిపి, సిపిఎం, సిపిఐఎంఎల్ నూడెమ్మక్రసీ, నాయకులు కూడా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులు బి సంధ్యారాణి, బయ్యారపు అశోక్, ఏవో జి వినయ్, మాట్లాడుతూ జాబితాలో పేరు రాని వాళ్ళు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని. మరలా దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అర్హులైన వారందరికీ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఇక్కడే నివాసం ఉంటున్నా కూడా తమ పేర్లు ఎందుకు నమోదు చేయలేదని అధికారులను నిలదీశారు. పథకాల కోసం ఎన్నోసార్లు దరఖాస్తు పెట్టుకున్నామని, మళ్లీ దరఖాస్తు పెట్టుకోవాలని చెప్పటం ఏంటని ప్రశ్నించారు. ఇంతకు ముందు పెట్టిన దరఖాస్తులు ఏమయ్యాయనీ అధికారులను నిలదీశారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ నాయకులు గత ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగానే అర్హులైన వారందరికీ పథకాలు అందజేస్తున్నామని, దీనిని జీర్ణించుకోలేకనే రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. ఇదే క్రమంలో ఒకరినొకరు తోపులాటకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడే ఉన్న పోలీసులు ఇరువర్గాలను సముదాయించి శాంతింప జేశారు. ఇలా ప్రజాపాలన గ్రామసభలు ఆందోళన నడుమ రసాభాసగా ముగిశాయి.

# టిఎన్‌టియుసి, మిత్రపక్షాలకు ఎంఈఎఫ్ ఎంప్లాయిస్ యూనియన్ మద్దతు



**బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్)-** ఈ నెల 31వ తేదీన జరగనున్న ఐటీసీ పీఎస్పీడీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో టిఎన్ టియుసి మిత్రపక్షాల యూనియన్‌కు మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎంఈఎఫ్) మద్దతు ప్రకటించింది. గురువారం ఈ మేరకు ఎంఈ ఎఫ్‌కు చెందిన 34 మంది నాయకులు సమావేశమై టిఎన్ టియుసి మిత్రప క్షలకు మద్దతును ప్రకటించారు. సకాలంలో మంచి వేతన ఒప్పందం చేసి సమర్థవంతంగా పనిచేస్తూ మళ్లీ గెలుపు దిశగా వెళ్తున్న టిఎన్ టియుసి, మిత్రపక్షాలకే రాబోయే వేతన ఒప్పందం చేయగల సత్తా ఉందని ఎంఈఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలిచేది టిఎన్ టియుసి, మిత్రపక్షాల యూనియన్ అని తాము విశ్వసిస్తూ తమ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు వారు అన్నారు.రాబోయే గుర్తింపు సంఘ ఎన్నికల్లో టిఎన్‌టియుసి, మిత్రపక్షాల ఘన విజయానికి తమ తోడ్పాటు ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిసి టిఎన్ టియుసి అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, ఎంఈఎఫ్ నాయకులు మంద సత్యనారాయణ, గణేశ్వర రావు, మిరియాల సత్యనారాయణ,నంద్రు నరసింహారావు, కోటమర్తి హనుమంతు, రావులపల్లి శ్రీనివాస్, డి గోపాలకృష్ణ, కే వెంకటేశ్వర్లు, గుర్రం తిరుమల బాబు తదితరులు పాల్గొన్నారు.

# విమానయాన బృందం పర్యటన శుభపరిణామం

**సానుకూల నివేదిక అందిస్తారని ఆశిస్తున్నా**

**విమానాశ్రయం ఏర్పాటుకు గరీబీపేట ప్రాంతం అనుకూలం**

**రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రత్యేక దృష్టి సారించాలి**

**విమానాశ్రయం అధ్యయన బృందంతో ఎమ్మెల్యే కూనంనేని భేటీ**



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు కావాల్సిన పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు పౌర విమానయాన ప్రతినిధులు కొత్తగూడెంలో పర్యటించడం శుభ పరిణామని, బృందం పర్యటనతో విమానాశ్రయం ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైనట్లేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గరీబ్ పేట ప్రాంతాల్లో అధ్యయన బృందంతో గురువారం భేటీ ఐన కూనంనేని ఇక్కడి పరిస్థితులను, విమానాశ్రయం ఏర్పాటు ఆవశ్యకతను బృందానికి వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ రామవరం, గరీబ్ పేట ప్రాంతంలో ఉన్న స్థలాన్ని బృందం పరిశీలించింది. సానుకూలమైన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందిస్తారని ఆశిస్తున్నానన్నారు. స్థల సేకరణపై ఎలాంటి వివాదాలు ఉండబోవని, ఈ ప్రాంత ప్రజలు విమానాశ్రయం ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నారన్నారు. పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న కొత్తగూడెంకు విమానాశ్రయం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, సమీపంలోని రాష్ట్రాలకు కూడా కొత్తగూడెం విమానాశ్రయం అనుకూలంగా ఉంటుందని తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం ప్రాంతమే కాకుండా, భద్రాద్రి జిల్లా సమగ్రంగా అభివృద్ధి సాదిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్పర్సన్ సీతాలక్ష్మి, కమిషనర్ శేషాంజన్ స్వామి, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, ఫహీమ్, పిడుగు శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, గుత్తుల శ్రీనివాస్ ఉన్నారు.

## మొండికుంటలో ప్రశాంతంగా కొనసాగిన ప్రజా పాలన గ్రామసభ

### ఇందిరమ్మ భరోసా, రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ

### ఎవరు అధైర్య పడకండి తిరిగి దరఖాస్తు చేసుకోండి

### స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ స్వర్ణ





**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)** మండలపరిధిలోని మొండికుంట గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో మూడో రోజు జరిగినటువంటి ప్రజాపాలన గ్రామసభ ప్రశాంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గా తహసిల్దార్ స్వర్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని ప్రభుత్వం ప్రకటించేటువంటి ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారుల జాబితాలను చదివి వినిపించారు. ఈ గ్రామ సభలో అర్హులైనటువంటి కొందరు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు తమకు రాలేదని ప్రత్యేక అధికారికి వివరించారు. స్పెషల్ ఆఫీసర్ స్వర్ణ మాట్లాడుతూ. ఆత్మీ భరోసా, రేషన్ కార్డులు, నిరంతర ప్రక్రియ అని, ప్రకటించినటువంటి జాబితా ఫైనల్ కాదని, ప్రజలు ఎవరు అధర్యపడవద్దని ఆమె ప్రజాపాలన గ్రామసభను సభను ఉద్దేశించి వారికి వివరించారు. ఈ గ్రామ సభలోఇప్పటివరకు. జాబితాలో ప్రకటించిన ఇందిరమ్మ వీళ్లను 174, ఖాళీ స్థలాల్లో ఉన్నటువంటి 10, ఆత్మీయ భరోసా నిబంధన ప్రకారం 111, రేషన్ కార్డులు నూతనంగా మంజూరు ఎటువంటివి 64, చేర్పులు మార్పులు 92 లబ్ధిదారులను గుర్తించినట్లు ఆమె తెలియజేశారు. లబ్ధిదారుల జాబితాలో రానటువంటి వారు తిరిగి ఈరోజు ప్రజాపాలన గ్రామసభలో తిరిగి దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ అశోక్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ రమాదేవి, టి ఏ స్వరూప, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత

### ప్రజాపాలన గ్రామసభలో కళాకారుల పాటల ద్వారా అవగాహన



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని వెంగన్నపాలెం గ్రామ పంచాయితీ లో గురువారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామసభ ప్రారంభంలో కళాకారులు పాటల ద్వారా ప్రభుత్వం చేపట్టనున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు చైతన్యం కలిగించారు. ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి ప్రభుత్వ పథకాలపై తమ పాటల ద్వారా వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి, ఎంఈఓ జంకిలాల్, ఆర్ఐ వీరభద్రం, పంచాయితీ కార్యదర్శి లక్ష్మణ్, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత సారథి కళాకారులు బాలు కాంపల్లి, నందు, ముసా, నరేందర్,స్నేహ, కౌసర్ వెంగన్నపాలెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దశదినకర్మలకు పాల్గొన్న ఎమ్మెల్యే



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** స్నేహ గార్డెన్ లో నిర్వహించిన్న క్రియేటివ్ ఆన్లైన్, విలేఖరి చిర్రా శ్రీను తండ్రి టిడిపి సీనియర్ నాయకులు చిర్రా సోములు గోడ్ దశదినకర్మలకు శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరై ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మణుగూరుమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసిన మిరియాల చంద్రమోహన్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర హైడ్రా కమిషనర్ ఏవి. రంగనాథ్ ను గురువారం పటేల్ రీజియన్ లయన్స్ క్లబ్ (320 హెచ్) చైర్మన్ మిరియాల చంద్రమోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఆయన కమిషనర్ ను శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఫిబ్రవరి రెండో వారంలో సికింద్రాబాద్ లయన్స్ భవన్ లో జరగనున్న లైన్స్ క్లబ్ రీజనల్ కాన్ఫిరెన్స్ కు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరినట్లు మిరియాల చంద్రమోహన్ తెలిపారు.

## పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనేసాధ్యం..





### ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరయడం కోసమే గ్రామసభలు

### భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)–** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకుఇచ్చిన హామీలు నెరవేర్చుటకు, పేద ప్రజల సంక్షేమం, అభ్యున్నతి కోసం ప్రజా పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు అన్నారు.గురువారం భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీలో జరిగిన గ్రామసభలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. పారదర్శకంగా లబ్ధిదారులు ఎంపిక చేయాలని గ్రామసభలో స్థానికుల సలహాలు సూచనలు తీసుకోవాలని, లబ్ధిదారులు ఎంపికలో పొరపాట్లు జరగకుండా చూసుకునే బాధ్యత అధికారులదేనని ఆయన సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ సభల్లో భాగంగా భద్రాచలం గ్రామపంచాయతీ వద్ద జరిగిన గ్రామసభలో భద్రాచలం ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు చేరువయ్యే విధంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన ప్రజా పాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల లాంటిపథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభల్లో అర్హులైన నిరుపేదలు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. ప్రతి పేద వాడికి ప్రభుత్వ పథకాలు అందుతాయని కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజా ప్రభుత్వమని ప్రజల పక్షాన పనిచేస్తుందని రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని పేదల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, భద్రాచలం ఆర్డీవో కే,దామోదర్ రావు భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాసరావు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్, ఈవో శ్రీనివాసరావు, వివిధ శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజపాలన గ్రామసభల్లో గందరగోళం







### లబ్ధిదారుల జాబితా తప్పులతడక:వివిధ పార్టీల నాయకుల ఆరోపణ

### అధికారుల నిలదీత,సభలో ధర్నాకు దిగిన ప్రజలు

### అధికారులు వెళుతున్న క్రమంలో అడ్డుకున్న గ్రామస్తులు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల గాను 16 గ్రామపంచాయతీల్లో ప్రజా పాలన గ్రామసభలు 21,22 తేదీల్లో మండల అధికారులు నిర్వహించారు. గురువారం మరో 8 గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రజా పాలన గ్రామసభలు జరిగాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పథకాల అర్హులైన లబ్ధిదారులను ఎంపిక కొరకు చేపట్టిన ప్రజాపాలన గ్రామసభలు గందరగోళంగా జరిగాయి.గ్రామ సభలు ప్రారంభమై అధికారులు లబ్ధిదారుల జాబితాను చదివిన అనంతరం జాబితా తప్పుల తడకగా ఉందని ప్రతిపక్ష బీజేపీ, బిఆర్ఎస్, సిపిఐ పార్టీ నాయకులు ఆరోపించారు. మండలంలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలన్నిచోట్ల ప్రభుత్వ సంక్షేమ వివిధ పథకాల జాబితాలో పేర్లు రాని వారు అధికారులను నిలదీస్తున్నారు.జూలూరుపాడు గ్రామ కూడలి వద్ద నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్నారు.సభలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల జాబితాను అధికారులు చదివి ప్రజలకు వినిపించారు. కొత్త రేషన్ కార్డుల కొరకు పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా నేటి లబ్ధిదారుల జాబితాలో పేర్లు రాలేదని,భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో రూ 12 వేలు కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హుల జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సభ జరుగుతుండగానే ధర్నాకు కూర్చున్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో అధికారులు అర్హులైన తమను ఎంపిక చేయలేదని అధికారుల ఎదుట రోదించారు. దీంతో అధికారులు జాబితాలో లబ్ధిదారుల పేర్లు లేని వారు దరఖాస్తులు ఇవ్వవలసిందిగా కోరారు.వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు ప్రభుత్వ అధికారులు సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపికను సజావుగా నిర్వహించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కాలయాపన చేయడం కొరకే గ్రామ సభలను నిర్వహించిందని, అధికారుల తీరుకు నిరసన వ్యక్తం చేశారు. ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపినా ప్రజలు వినకపోవడంతో సభ నుంచి బయటకు వచ్చారు. వెళుతున్న ఎంపీడీవోను గ్రామస్తులు అడ్డగించి వివరణ ఇవ్వాలని రోడ్డుపై బైఠాయించారు. పోలీసుల రక్షణ మధ్య ఎంపీడీవో ద్విచక్ర వాహనంపై వెళ్ళారు.అనంతరం పంచాయితీ సిబ్బంది ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి వెంగన్నపాలెం, జూలూరుపాడు,మండల తహశీల్దార్ స్వాతి బిందు పాపకొల్లు, కాకర్ల, మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్ పడమటి నర్సాపురం, లోపల మాచిన పేట తండా,ఎంపీఓ తులసీరామ్ బేతాళ్లపాడు, గుండ్లరేవు గ్రామ పంచాయతీ కార్యాలయాలయాల్లో నిర్వహించారు. ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### అర్హులకు రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి...




**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)–** భద్రాచలం పట్టణంలో శిల్పినగర్‌లో మహాజన మహిళ సమైక్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, మాదిగ మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు గద్దల కృష్ణవేణి మాదిగలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన 100 రోజుల్లోనే సంక్షేమ పథకాలు 6 గ్యారెంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన విధంగానే పేద ప్రజలను దరఖాస్తుల స్వీకరణ పేరుతో మభ్యపెడుతూ కాలం ఎల్లగుచ్చుతున్నారని, గత ప్రభుత్వంలోను ప్రస్తుత ప్రభుత్వంలోను పేద ప్రజలు దరఖాస్తులు అనేక సందర్భాల్లో ప్రభుత్వ అధికారులకు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీ తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గ్రామ సభలు సర్వేల పేరుతో పేద ప్రజలకు ఆర్థిక నష్టం కలిగిస్తుందని అన్నారు. భద్రాచలం పట్టణంలోని వివిధ కాలనీలు, వార్డుల నుండి దరఖాస్తు పెట్టిన అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల అమలు కోసం ప్రజా పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాదిగ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి కొప్పుల నాగమణి మాదిగ, మహాజన మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొచ్చర్ల కుమారి మాదిగ, పట్టణ నాయకులు మరియమ్మ, ఉష, మేరీ, రాణి పాల్గొన్నారు.

# విచారణ ఖైదీలకు సంతకం, అక్షరమాల నేర్పడంపై సిపి అభినందన







**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

గురువారం జిల్లా కారాగారములో సెక్యూరిటీ రివ్యూ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్ర మానికి చైర్మన్ గా సునీల్ దత్( కమిషనర్ ఆఫ్ పోలీస్), కన్వీనర్ గా ఏ శ్రీధర్, (పర్యవేక్షణ అధికారి, జిల్లా కారగారం ), మెంబర్ గా సుశీల్ కుమార్ సింగ్ (అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏ ఆర్), జిల్లా సబ్



జైళ్ళ అధికారి జి వెంకటేశ్వర్లు విచ్చేసి కారాగారం నందలి అన్ని బ్లాకులు పరిశీలించి ఖైదీలతో మా ట్లాడారు. నిరక్షరాసులైన ఖైదీలకు వారి సంతకం, అక్షరమాల నేర్పించడం చూసి ప్రశంసించారు. కార గారం భద్రతకు సంబంధించి అన్ని విష యాలు పరి శీలించారు. కారాగారం నందలి పచ్చ దనం,పరిశు భ్రతబాగా ఉందని ఇలాగే కొనసాగించాలని తెలియజేసినారు.

# గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదు...!

**- జాబితాలో ఉంటే ఉన్నట్లు.... లేకపోతే రానట్లు కాదు, - అర్హత ఉండి పేరు రాకపోతే మళ్ళీ దరఖాస్తు చేయండి**

**- వాటి ఆధారంగానే ఫైనల్ లిస్ట్ విడుదల చేస్తాం, - పేదవాళ్లలో బహు పేద వాళ్ళకి మొదటి ప్రాధాన్యత**

**- ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షం ఓర్వలేక పోతుంది**


**- ఇలాగే చేస్తే బీఆర్ఎస్ కు రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవ్**

**-తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



















**సూర్య బ్యూరో/ తిరుమలాయపాలెం మేజర్ న్యూస్**

గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదని... ఈ నెల 26 నుంచి అమలు కాబోతున్న నాలుగు పథకాల జాబితాలో పేర్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని జాబితాలో పేరు ఉంటే ఉన్న ట్లు.... లేకపోతే రానట్లు కాదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో కేశవాపురం, తిప్పారెడ్డి గూడెం, జల్లెపల్లి, హైదరసాయిపేట, పడమటి తండా, జోగులపాడు, చంద్రు తండా, మహ్మదపురం తదితర గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడారు. పేదవా ళ్ళల్లో బహు పేదవాళ్ళకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇలా ఏ పథకం అయినా అర్హత ఉన్న వారికే అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జరిగే గ్రామ సభల్లో ప్రకటించే జాబితాలో అర్హత ఉండి పేరు రాకపోతే ఆ గ్రామ సభల్లోనే మళ్ళీ తెల్ల కాగితం పైన దరఖాస్తులు రాసి ఇచ్చినా వాటి ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోనే కాదు.... రాష్ట్రం అంతా ఇదే పద్ధతి అవలంభించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలను ప్రకటించే క్రమంలో కొన్ని పొరపాట్లు దొర్లిన మాటలు వాస్తవమేనని వాటిని సవరించేందుకే మళ్ళీ గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇది నిరంతర ప్రక్రియ అని విడతల వారీగా ప్రజా ప్రభుత్వంలో ప్రతీ పేదవానికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రతిపక్షం కావాలనే అనవసర రాద్ధాంతాలు సృష్టించుతుందని పేర్కొన్నారు. పేదవాడికి మంచి చేసే ప్రభుత్వాన్ని విమర్శించడం తగదన్నారు. ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఒక పేదవాడికి కూడా న్యాయం చేయలేకపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజా ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేక అవాకులు చవాకులు పేలుస్తుందన్నారు.

ఇలాగే చేస్తే రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఈ పర్యటనలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, బెల్లం శీను, మంగీలాల్, కొప్పుల అశోక్, రామసహాయం అరవింద్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పోట్ల కిరణ్, జడల నగేష్ గౌడ్, అంబేద్కర్, సుధాకర్ రెడ్డి, రాం రెడ్డి, ఉన్నం రాజశేఖర్, చీమ్లా తదితరులు ఉన్నారు.

# నేడు, రేపు ఖమ్మం నగరంలో పర్యటించనున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**-జనవరి 24న ఖమ్మం నగరం 8వ డివిజన్ లో, జనవరి 25న 15వ డివిజన్ లో పర్యటించనున్న మంత్రివర్యులు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు జనవరి 24న, 25న రెండు రోజుల పాటు ఖమ్మం నగరంలో పర్యటించ నున్నారు. జనవరి 24న ఉదయం 9-30 గంటలకు గంటలకు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ బాలా పేటలో బల్లెపల్లి నుండి బాలాపేట వరకు చేపట్టిన రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. జనవరి 25న ఉదయము 11 గంటలకు ఖమ్మం నగరం 15 డివిజన్ అల్లిపురంలో అల్లిపురం నుండి రామకృష్ణాపురం వరకు, అలాగే అల్లిపురం నుండి జంగాల కాలనీ వరకు చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

# ఖమ్మంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



జనవరి 23 ఖమ్మం నగరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కార్యకర్తల సంక్షేమనిధి సృష్టికర్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా, ఖమ్మం రోటరీనగర్ లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారి దేవాలయంలో నారాలోకేష్ బాబు, నారా బ్రాహ్మణి, దేవాన్ష్ ల పేర్లమీద అమ్మవారి గుడిలో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని పూజలు చేయించటం జరిగినది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ ఖమ్మం పార్లమెంట్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొనిరి తదనంతరం భక్తులకు పండ్లు 50 కేజీల బియ్యంతో పులిహోర వారి పేరు మీద పంచటం జరిగినది, ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు మల్లెంపాటి అప్పారావు, నాయకులు కొండబాల కరుణాకర్, మహిళా నాయకురాలు రాజరా జేశ్వరి, రాయల కోటేశ్వరరావు, పాలడుగు క్రిష్ణప్రసాద్, గుండపునేని నాగేశ్వరరావు, పద్మనాబుల నారాయణరావు, నల్లమోతు సత్యనారా యణ, చావా రామారావు ,చావా అజయ్, కొండపల్లి కిషోర్, కర్ణాటి అశ్వనీకుమార్, మేడా శ్రీనివాస్, కోయిన్ని సైదేశ్వరరావు, నల్లమల శ్రీనివాస్ రాయల రమేష్, దొడ్డ క్రిష్ణారావు, పసుపులేటి క్రిష్ణయ్య, మల్లెంపాటి లహరిన్, తుమ్మలపల్లి మోహన్ రావు, రావెళ్ల అనంతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**-డాక్టర్ శీలం పాపారావు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



3 టౌన్ బోసు బొమ్మ సెంటర్ ఏరియాలో ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు శ్రీ "నేతాజీ సుభాష్ చంద్రబోస్" జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనమైన నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ , ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు Dr. శీలం పాపారావు మాట్లాడుతూ ఆంగ్లేయుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన గొప్ప జాతీయవాది నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో 1 టౌన్ అధ్యక్షులు గడిల నరేష్ , జిల్లా నాయకులు వీరవెల్లి రాజేష్ , బండ్ల రిగాన్ ప్రతాప్ , 1 టౌన్ నాయకులు పాలెపు రాము , త్రీ టౌన్ నాయకులు అంకటి పాపారావు , జంగిలి రమణ , దార్ల శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలి

**- ఇంటి స్థలం లేని పేదలకు స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలి**

**- డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అన్నిసౌకర్యాలు కల్పించాలి.., -సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ డిమాండ్..**




**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-**
ఉపాధి హామీ పనులతో సంబంధం లేకుండా వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని, ఇంటి స్థలం లేనివారికి స్థలం కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, భద్రాచలం పట్టణంలో హడావుడిగా కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు సౌకర్యాలు లేవని వెంటనే సౌకర్యాలు కల్పిం చాలని, అర్హులుగా ప్రకటించిన వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని భద్రాచలం గ్రామపంచాయతీ వద్ద జరిగిన గ్రామసభలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ డిమాండ్ చేశారు. గురువారం భద్రాచలం పట్టణంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గద్దం స్వామి అధికారులను, స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకట రావునుపలు అంశాలపై ఆయన వివరణ కోరారు.. భద్రాచలం పట్టణంలో సుమారు 2000 మంది వ్యవసాయ పనులకు పురుషోత్తమ పట్నం తూర్బాక రెడ్డిపాలెం గ్రామాలలోని పంట పొలాలకు కూలి పనులు చేయడం కోసం వెళ్తున్నారని వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి పనులు చేయడానికి భద్రాచలం పట్టణంలో స్థలమే లేకపోవడంతో ఉపాధి పనులు చూపించలేని పరిస్థితి ఏర్పడిందని అందుకోసం ఉపాధి పనులతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని అన్నారు. సొంత స్థలం లేని పేదలకు స్థలం కేటాయించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో హడావుడిగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిం చారని కనీసం మంచినీళ్లు కరెంటు డ్రైను రోడ్లు ఎటువంటి సౌకర్యాలు లేవని, వెంటనే అక్కడ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ సభలో అర్హులుగా గుర్తించిన వారి పేర్లు మాత్రమే ప్రకటించారని వారందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 80,వేలు జనాభా గలిగిన భద్రాచలం పట్టణంలో ఒకే కేంద్రంలో గ్రామసభ జరపడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని వార్డులు వారిగా గ్రామసభ నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు ఏ రత్నం, యస్ డి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేతలు.**



**ఇల్లందు టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-**
కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జె సీతారామయ్య, డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా గురువారం ఇల్లందులో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో , ఇచ్చిన 6 గ్యారంటీల అమలు చేయాలని ప్రజా సమస్యల పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటూ తెలంగాణ రాష్ట్రం ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను చేసిన వాగ్దానాలను 14 నెలలు గడుస్తున్న పరిష్కరించకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. తమ పార్టీ ఎన్నికల్లో గెలిస్తే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీస్ అమలు చేస్తామని హామీ ఇచ్చి ఒక్క మహిళ బస్సు ఫ్రీ పథకం తప్ప ఏమి అమలు చేయలేదన్నారు. మహిళ బస్సు ఫ్రీ పథకం పెట్టినట్టే పెట్టి బస్సులను తగ్గించి మహిళల మధ్య పురుషుల మధ్య వివక్షను సృష్టిస్తున్నారని వారన్నారు. రైతు భరోసా లేదని, డబల్ బెడ్ రూమ్ ఇల్లు లేవని,రెండు లక్షల ఉద్యోగాలు లేవని, పేదవాడికి వైద్యం లేదని యువకులకు ఉద్యోగాలు విద్యార్థులకు రియ ంబర్స్మెంట్ పోడు భూములకు పట్టాలుఅని ఎన్నో హామీలు ఇచ్చి ఒక్క హామీ కూడా అమలు చేయలేదని వారన్నారు. పైగా ప్రజాస్వామ్యంగా ఆనాడు రేవంత్ రెడ్డికి సహకరించినటువంటి మేధావి వర్గాన్ని అందర్నీ నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివాసులను బూటకపు ఎన్కౌంటర్లు చేపిస్తుందని వారు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం 420 హామీలను పరిష్కరించాలని కోరుతున్నా మన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ ప్రాంతానికి సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ఇవ్వకుండా ఆంధ్ర ప్రాంతానికి సరైనది కాదని ఆదివాసి ప్రాంతమైనటువంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివాసులకు హక్కు కల్పించాలని పూసపల్లి ప్రాజెక్టు కు సంబంది ంచిఓపెన్ కాస్ట్ ను వ్యతిరేకించాలని, పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, భూ నిర్వాసితులను ఆదుకోవాలని పరిష్కరించే దశలో ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.కె ఉమర్, జిల్లా నాయకులు పుణెం రంగన్న,డి ప్రసాదు,పొడుగు నరసింహారావు, ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షుడు కె సారంగపాణి, ఉపాధ్యక్షుడు తోడేటి నాగేశ్వరరావు, ఎండి రాసుద్దిన్, మిడిదొడ్డి నాగేశ్వరరావు, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్తీ సుభద్ర, ఆదిలక్ష్మి, కల్తీ కోటమ్మ, బచ్చలి సారన్న, భయ్యా శారద, మోకాళ్ళ సుగుణ, పాల్గొన్నారు.

# త్రివేణిలో నేతాజీ జయంతి వేడుకలు




**లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**
లక్ష్మీదేవి పల్లిలో గల త్రివేణి పాఠ శాలల ప్రాంగణంలో భారత స్వాత ంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోష్ 128వ జయంతి వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్స్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి నేతాజీ చిత్ర పటానికి పూల మాలవేసి తదుపరి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. స్వరాజ్యస్థాపనకై “ఆజాద్ హింద్ ఫౌజ్” స్థాపించి స్వరాజ్య సిద్ధికి నేతాజీ సుభాష్ చంద్రబోష్ కారకుడయ్యారని ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోని ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వై.వి.సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.

# దేశభక్తికి ప్రతిబింబం నేతాజీ

**-కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య**



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**
పట్టణ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్య క్రమాన్ని చరిత్ర, ఎన్ఎస్ఎస్ విభా గల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య హాజరై నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం జాతీయ కాంగ్రెస్ ఒకవైపు బ్రిటిష్ వారితో పోరాటం చేస్తున్నటువంటి క్రమంలో, నాటి ప్రపంచంలో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉన్న రాజ్యాల సహకారంతో స్వాతంత్రం సాధించడానికి బయలుదేరిన నేతాజీ అచంచల దేశభక్తికి ప్రతిబింబం అని,ఆలోచన మహోన్నతమని, నేతాజీ జీవితం నుండి దేశభక్తి , ధైర్య సాహసాలు, స్వయం సమృద్ధి ,ఉత్తేజిత నాయకత్వంను విద్యార్థులు స్వీకరించాలని, నేతాజీ అకుంఠిత దీక్ష ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు జి శేఖర్, టి రాజు, టి ప్రభాకర్ రావు , డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వరావు, డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు ,బి సరిత,టి సురేందర్, ఎస్ ఈశ్వర్, డాక్టర్ ఎమ్ రాజు, డి వెంకటేశ్వర్లు, టి శ్రీకాంత్, పి లక్ష్మణరావు, వై సుజాత ఎస్.కె ఇమామ్ ఎస్ కె రియాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

**-మేయర్ నీరజ , కార్పొరేటర్ శరత్**



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 50వ డివిజన్లో ప్రజా పాలనలో భాగంగా వార్డు సభ గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ హాజరయ్యారు. స్థానిక ప్రజలకు వార్డు సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అర్హులైన జాబితాల పేర్లను చదివి వినిపించడం జరిగింది. జాబితాలో పేర్లు లేని వారు ఎవరైనా ఉంటే మరల నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇళ్ల స్థలాలు ఆర్థికంగా ఉండి ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో జాబితాలో ఉంటే అటువంటి అభ్యంతరాలను అధికా రులకు తెలియపరచాలన్నారు. కార్యక్రమంలో వారితో పాటు మున్సి పల్ ఆర్వో , వార్డ్ స్పెషల్ ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది , డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బి రెడ్డి రమేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



